RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 405 | 19 శుక్రవారంజూన్ 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

# జూన్ 30న రైతు భరోసా నిధుల విడుదల..

– మధిరలో రైతుల మహాసమ్మేళనం

– ఏడు రకాల సన్న ధాన్యానికి బోనస్.. రైతుల ప్రయోజనాలపై కేబినెట్ కీలక నిర్ణయాలు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 18:–
హైదరాబాద్: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతులకు సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వానాకాలం సాగు కోసం రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను జూన్ 30న ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించే రైతుల సమ్మేళనంలో విడుదల చేయాలని నిర్ణయించారు. అదే వేదిక నుంచి రైతుల ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియ ప్రారంభం కానుంది. రైతులకు ప్రోత్సాహంగా బీపీటీ–5204, ఆర్ఎన్ఆర్–15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం–1638, డబ్ల్యూజీఎల్–44, కేఎన్ఎం–7715 రకాల సన్న ధాన్యాలకు బోనస్ ఇవ్వాలని కేబినెట్ ఆమోదించింది. మార్కెట్ డిమాండ్, వినియోగదారుల అవసరాలు, దిగుబడి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఈ ఏడాది తెలంగాణ రైతులు రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి చేశారని, ప్రభుత్వం ఇప్పటికే సుమారు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పండిన మొత్తం ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని కేబినెట్ కోరింది.

వానాకాలం సీజన్‌కు అవసరమైన ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కోరింది. అలాగే రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్‌లో ఉత్పత్తి అయ్యే యూరియాలో రాష్ట్రానికి అధిక వాటా కేటాయించాలని డిమాండ్ చేసింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతిపాదిత మార్పులపై అధ్యయనం చేసేందుకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, వివేక్ వెంకటస్వామిలతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

హైదరాబాద్ మెట్రో ఫేజ్–2 విస్తరణకు అవసరమైన అనుమతులు, ఆర్థిక సహాయాన్ని కేంద్రం వెంటనే మంజూరు చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. నగర ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మెట్రో విస్తరణ అత్యంత అవసరమని అభిప్రాయపడింది.

అలాగే ఈ నెల 21న జరిగే జాతీయ స్థాయి నీట్ పరీక్షకు హాజరయ్యే రాష్ట్రంలోని సుమారు 2.95 లక్షల మంది విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కేబినెట్ నిర్ణయించింది.

సమావేశం అనంతరం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క మీడియాకు ఈ వివరాలను వెల్లడించారు.

## రైతు భరోసా నిధుల విడుదలకు డేట్ ఫిక్స్..

### కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన ఉత్తమ్



తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు జరిగిన కీలక కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ భేటీ వివరాలను భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. "వానాకాలం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కేబినెట్ నిర్ణయించింది. జూన్ 30వ తేదీన మధిరలో నిర్వహించబోయే 'రైతు సమ్మేళనం' బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను నేరుగా విడుదల చేస్తారు. మార్కెట్ డిమాండ్ మేరకు 7 రకాల సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలని కూడా కేబినెట్ నిర్ణయించింది" అని తెలిపారు. తెలంగాణ నుండి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడం సరికాదని అన్నారు.. ఎరువుల కోటా, రామగుండం యూరియాలో రాష్ట్రానికి సింహభాగం కేటాయింపు, హైదరాబాద్ మెట్రో ఫేజ్–2 అనుమతులు, ఐఆర్ఎఫ్ సీ రుణాల విడుదలపై త్వరలోనే మంత్రుల బృందం ఢిల్లీ వెళ్లనుందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం బీజేపీ ఎంపీలు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు. జూన్ 21న జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇకపై అంతా డిజిటల్ కేబినెట్ నిర్వహిస్తామన్నారు.

## నేను జైల్లో ఉన్నప్పుడు..

### బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు

### : కవిత



తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. ఇటీవల బీఆర్ఎస్ తో తెగదెంపులు చేసుకుని, సొంతంగా తెలంగాణ రక్షణ సేన పేరుతో పార్టీని ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత.. గులాబీ బాస్‌లపై సంచలన ఆరోపణలు చేశారు. ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం బీఆర్ఎస్ అనే పార్టీ మనుగడలో ఉందంటే దానికి కారణం తానేనని స్పష్టం చేశారు.తాను ఢిల్లీ లిక్కర్ కేసులో జైల్లో ఉన్న సమయంలో.. బీఆర్ఎస్ పార్టీని తీసుకెళ్లి బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో కొంతమంది నేతలు తన వద్దకు వచ్చారని కవిత వెల్లడించారు. ఆ ప్రతిపాదన వినగానే తాను తీవ్రంగా వ్యతిరేకించానని, విలీనానికి అస్సలు ఒప్పుకోకుండా స్ట్రాంగ్‌గా నిలబడ్డానని కవిత చెప్పారు. "నేనేం తప్పు చేయలేదు.. ఏదో ఒకరోజు బెయిల్‌పై కచ్చితంగా బయటకు వస్తాను, అంతవరకు పార్టీని వేరే పార్టీకి త్యాగం చేయవద్దని వారితో చెప్పాను. పార్టీ మనుగడ కోసం జైల్లో నా ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధపడ్డాను" అని కవిత వివరించారు.ఇవాళ జైలు నుంచి బయటకు వచ్చాక కొందరు బీఆర్ఎస్ నేతలు టీవీల్లో కూర్చుని ఏది పడితే అది మాట్లాడుతున్నారని కవిత మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి తానే కారణమంటూ వస్తున్న ఆరోపణలను ఆమె పూర్తిగా ఖండించారు. ఎన్నికల సమయంలో చర్చ అంతా కేవలం ప్రభుత్వ వైఫల్యాల గురించే జరిగిందని, కానీ ఆ చేదు నిజాన్ని అంగీకరించడానికి బీఆర్ఎస్ నాయకత్వం ఇప్పటికీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. పార్టీలో తాను తీవ్రమైన పక్షపాతాన్ని, అవమానాన్ని చవిచూశానని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

## డిజిటల్ యుగంలో తెలంగాణ కేబినెట్..

### కాగిత రహిత సమావేశాలకు శ్రీకారం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 18:–
హైదరాబాద్: రాష్ట్ర పాలనలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో భవిష్యత్‌లో అన్ని కేబినెట్ సమావేశాలను పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంత్రివర్గ సభ్యులకు ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాలను అందజేశారు. కొత్త విధానంలో సమావేశాలకు సంబంధించిన అంశాలు, ప్రతిపాదనలు, శాఖల నివేదికలు మరియు నిర్ణయాలకు సంబంధించిన వివరాలు అన్నీ డిజిటల్ రూపంలోనే అందుబాటులో ఉండనున్నాయి. సమావేశ నిర్వహణకు రూపొందించిన నూతన వ్యవస్థను మంత్రులకు ప్రత్యక్షంగా వివరించి, దాని పనితీరును ప్రదర్శించారు. ఈ విధానం ద్వారా పరిపాలనలో వేగం పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. డిజిటల్ సాంకేతికత ఆధారిత పాలనకు తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని అధికారులు పేర్కొన్నారు.

## నీట్ రీ–ఎగ్జామ్ విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్




నీట్ (యూజీ) రీ–ఎగ్జామినేషన్‌కు హాజరయ్యే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. పరీక్ష రోజైన జూన్ 21న టీజీఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. పరీక్షకు వెళ్లే అభ్యర్థులు తమ హాల్ టికెట్ చూపించి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వంటి నగరాల్లోని పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రయాణ ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి ఉచిత ప్రయాణానికి ఆదేశాలు జారీ చేశారని మంత్రి వివరించారు. ఇటీవల నీట్ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) రీ–ఎగ్జామ్‌ను నిర్వహిస్తోంది. ఈ తరుణంలో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సైతం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో నీట్ అభ్యర్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. పంజాబ్, ఢిల్లీ, హర్యానా, ఒడిశా వంటి ఇతర రాష్ట్రాలు కూడా విద్యార్థుల కోసం ఇలాంటి ఏర్పాట్లు చేశాయి. ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది విద్యార్థులకు ప్రయాణ ఖర్చులు తగ్గడమే కాకుండా, ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునే వీలు కలుగుతుంది.

## రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర.. 7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు: జీవన్ రెడ్డి



తెలంగాణలో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే... ప్రజలు ఈ కాంగ్రెస్ నాయకులనే కనుమరుగు చేస్తారని అన్నారు.రాష్ట్రంలో వివిధ కారణాలతో దాదాపు 7,600 మంది రైతులు మరణిస్తే... వారికి అందాల్సిన రైతు బీమా డబ్బులు ఇప్పటివరకు రాలేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎల్ఐసీకి ఇన్సూరెన్స్ ప్రీమియం సకాలంలో చెల్లించకపోవడం వల్లే ఈ క్లెయిమ్స్ ఆగిపోయాయనే వార్తలు వస్తున్నాయన్నారు. ఇది కేసీఆర్ తీసుకొచ్చిన పథకం కాబట్టే... దీనిని ఎలాగైనా మూలనపడేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. చేతనైతే కొత్త పథకాలు తేవాలి తప్ప, ఉన్న పథకాలను చెడగొట్టవద్దని హితవు పలికారు.మొత్తం 33 రకాల వడ్లు ఉంటే.. ప్రభుత్వం కేవలం 7 రకాల వడ్లను మాత్రమే బోనస్‌కు గుర్తిస్తోందన్నారు. అయితే ఈ 7 రకాల వడ్లు సాగు చేస్తే ఎకరానికి కేవలం 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని, అదే మిగతా 26 రకాల వడ్లు వేస్తే ఎకరానికి ఏకంగా 30 క్వింటాళ్ల పంట పండుతుందని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన ఆ 7 రకాల వడ్లు పండించడం వల్ల రైతులు ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి నష్టపోతారని... అంటే ఒక్కో రైతు ఎకరానికి దాదాపు రూ. 24 వేల ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

## షబ్బీర్ అలీకి నోటీసులు ఇచ్చాం

### : మల్లు రవి



తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విబేధాలు రచ్చకెక్కడంతో అధిష్ఠానం సీరియస్ అయింది. ఎంతటి వారైనా సరే తమ వ్యక్తిగత సమస్యలను తెచ్చి పార్టీపై రుద్దవద్దని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి హెచ్చరికలు జారీ చేశారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ షబ్బీర్ అలీ, చంద్రశేఖర్ రెడ్డిల అంశంపై స్పందించారు.ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నోటీసులు జారీ చేశామని, ఆయన ఆదివారం కమిటీ ముందు హాజరవుతారని మల్లు రవి తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాతే తుది నిర్ణయం ఉంటుందన్నారు. నేతలకు ఏమైనా సమస్యలు ఉంటే టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లేదా రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లాలే తప్ప క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఊరుకోబోమని వార్నింగ్ ఇచ్చారు.మరోవైపు, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి ఇప్పటికే మల్లు రవిని కలిసి నోటీసులపై లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కమిటీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
19 శుక్రవారంజూన్ 2026

# ఆర్ధిక సహాయం అందజేత

హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి )




మండల కేంద్రంలోని చామకూరి వెంకన్న కొన్ని రోజుల క్రితం తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు పడి మరణించడంతో అతని కుటుంబానికి తమ వంతు ఆర్థిక సాయం అందజేయడం జరిగినదని ఆటో యూనియన్ అధ్యక్షులు ధనియాల శంబయ్య నాయుడు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అతని మృతి తో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితులు ఉందని వారన్నారు ఆ కుటుంబానికి భగవంతుడు ఎల్లవేళలా కృప కలగాలని కోరుతూ ఉన్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో అతని బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బి ఎల్ వో లకు అవగాహన సదస్సు

హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి )



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఓటర్ నమోదుపై బూతులు ఏజెంట్లకు తహసీల్దార్ తబిత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మద్దిరాల మండలంలో ఉండబడిన ఓటర్ల సవరణ కార్యక్రమం ఉంటుందని ముందుగా బూతు లేవల్ ఏజెంట్లతో ఈ అవగాహన కార్యక్రమం ప్రతి బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తామని అన్నారు. ఈనెల 25 నుండి జూలై 24 వరకు బూతు లెవల్ అధికారుల చేత ప్రతి ఇంటింటికి సందర్శించి వారికి ఇనిమరేషన్ ఫారాలు అందజేయడం జరుగుతుందన్నారు జులై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు ఉంటే స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో హెల్ప్ లైన్ డె స్క్ లో కంప్లీట్ చేయవచ్చని ఆమె అన్నారు. అక్టోబర్ 1న ఓటర్ తుది జాబితా ఏర్పడుతుందని అన్నారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే బీ ఎల్ వో ల ద్వారా ఇన్ఫర్మేషన్ ఇవ్వొచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ హరి సింగ్, ఆర్ ఐ వహీద్, మద్దిరాల జిపిఓ సతీష్, మరియు వివిధ గ్రామాల బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

## చంచల్‌గూడ జైలులో బాల్క సుమన్‌ను కలిసిన సబితా ఇంద్రారెడ్డి

### ప్రతిపక్ష స్వరాన్ని అణగదొక్కలేరు: బాల్క సుమన్ పరామర్శ అనంతరం సబితా వ్యాఖ్యలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 18:-




హైదరాబాద్‌లోని చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో నిర్బంధంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ కూడా ఆమెతో పాటు ఉన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడిన సబితా ఇంద్రారెడ్డి, ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించే నాయకులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజల తరఫున మాట్లాడే వారిని బెదిరించే ప్రయత్నాలు ఎంత చేసినా వారి పోరాట స్ఫూర్తిని దెబ్బతీయలేవని అన్నారు. ప్రభుత్వ చర్యలపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు చివరకు అధికార పార్టీకి నష్టమే తెస్తాయని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరుగుతున్న అవకతవకలు, ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలను బీఆర్ఎస్ ప్రజల ముందుకు తీసుకువస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ సందర్శనలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, సీనియర్ నాయకుడు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకుడు ఎస్. రమన్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో మినీ రిసార్ట్ ప్రారంభోత్సవం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 18:-



ఆదిబట్ల: ప్రాంతంలో నూతనంగా నిర్మించిన వైపీఆర్ ఎన్‌క్లేవ్ మినీ రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిసార్ట్‌ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక భోజన కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, ఆదిబట్ల ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఇలాంటి ఆధునిక సదుపాయాలతో కూడిన ప్రాజెక్టులు స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విశ్రాంతి, వినోదం అందించే కేంద్రాల ఏర్పాటు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, ఈసీ శేఖర్, రాము మోహన్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బి. మహిపాల్, రంగారెడ్డి డివిజన్ అధ్యక్షుడు పల్లె రజనీకాంత్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జమ్మ శ్రీశైలం, డైరెక్టర్ పల్లె శ్రీకాంత్ గౌడ్, సాయిబాబా గౌడ్, జమ్మ రాజు, బి. అశోక్, పి. శ్రీనివాస్, పి. విక్కీ, ఇందూరి శ్రీనివాస్, పరమేష్, కృష్ణతో పాటు ఆదిబట్లకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రైతులకు భూసార పరీక్షల పై అవగాహన కార్యక్రమం

హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి )




కే.వి.కే-గడ్డిపల్లి శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ శాఖ, మరియు ఆత్మ వారు మద్దిరాల మండలంలో ఖేత్ బచావో అభియాన్" (నేలలను రక్షించుకుందాం) పై అవగాహన కల్పించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి శాస్త్రవేత్త డి.నరేష్ తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ భూసారాన్ని కాపాడటానికి, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సహజ వ్యవసాయాన్ని చేయాలి అన్నారు.భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహన కల్పించారు.అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతోంది. వీటి వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ మరియు సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా రైతులకు అవగాహన కల్పిస్తారు.భూసార పరీక్షలు (సాయిల్ హెల్త్ కార్డు ): ప్రతి రైతు తన భూసార పరీక్షలు చేయించుకొని, భూమికి అవసరమైన పోషకాలను, ఎరువులను మాత్రమే వాడేలా ప్రోత్సహిస్తారు. దీని ద్వారా సాగు ఖర్చులు తగ్గుతాయి.సుస్థిర వ్యవసాయం: వాతావరణ మార్పులను తట్టుకుంటూ, ఎక్కువ దిగుబడి సాధించే ఆధునిక, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఈ ప్రచారం ఒక నెల రోజుల పాటు జిల్లాలోనీ గ్రామాల్లోనూ ఈ కార్యక్రమం కొనసాగుతుంది అన్నారు దీనిలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం (కేవీక్ ) అధికారులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామాలను సందర్శించి రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అనిషారుహి, ముకుందాపురం క్లస్టర్ ఏఈఓ మండలంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినాన్ని సేవా దినంగా మార్చిన దాతృత్వం విద్యార్థుల కోసం ఉదార హస్తం

## ఇంజాపూర్‌లో ఆదర్శ కార్యక్రమం చేపట్టిన బొక్క భూపాల్ రెడ్డి





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 18:-
రంగారెడ్డి జిల్లా: ఇంజాపూర్: వ్యక్తిగత వేడుకలను సమాజ ప్రయోజనాలతో అనుసంధానం చేయడం గొప్ప విషయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఇంజాపూర్‌కు చెందిన బొక్క భూపాల్ రెడ్డి తన 83వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి మాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి విద్యా ప్రోత్సాహానికి తన వంతు సహకారం అందించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు, భోజన పాత్రలు తదితర అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. భూపాల్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఏ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని స్వచ్ఛందంగా ముందుకొచ్చి సహాయం చేయడం ప్రశంసనీయమని ఎమ్మెల్యే అన్నారు. సమాజంలో పరస్పర సహకారం, దాతృత్వ భావన పెరిగితే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. తమ సామర్థ్యానికి అనుగుణంగా అవసరమైన వారికి తోడ్పాటు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు.


రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తోందని, ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతోందని తెలిపారు. భూపాల్ రెడ్డి చేపట్టిన కార్యక్రమం ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన చిన్నారులకు అండగా కేటీఆర్, హరీష్ రావు

## పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి కేటీఆర్, హరీష్ రావు





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 18:-
రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆహార విషబాధకు గురై చికిత్స పొందుతున్న చిన్నారులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి మరియు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కలిసి ఆసుపత్రిలో సందర్శించారు. బాధిత చిన్నారుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా వైద్య బృందంతో ప్రత్యేకంగా సమావేశమైన కేటీఆర్, హరీష్ రావు చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి చిన్నారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. చికిత్సలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్, చిన్నారుల ఆరోగ్యం కంటే ముఖ్యమైనది మరొకటి లేదని అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని, పిల్లలు పూర్తిగా కోలుకునే వరకు వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగించాలని కోరారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. హరీష్ రావు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు అందిస్తున్న సేవలను అభినందించిన ఆయన, పిల్లలు త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, అవసరమైన సహాయ సహకారాల కోసం తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని కేటీఆర్, హరీష్ రావు హామీ ఇచ్చారు.

# సమాజ చైతన్యానికి అంకితమైన జీవితానికి స్మరణాంజలి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 18:-





ఇబ్రహీంపట్నం: ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఇబ్రహీంపట్నం కేంద్రం ఆధ్వర్యంలో దివంగత హేమలత దీదీ స్మారకార్థం నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆధ్యాత్మిక సేవకులు ఆమె జీవిత విశేషాలను స్మరించుకున్నారు. బీకే డాక్టర్ ఉమారాణి దీదీ, బీకే అంజలి దీదీ, బీకే శక్తి దీదీ మాట్లాడుతూ హేమలత దీదీ తన జీవితాన్ని ఆధ్యాత్మిక విలువల ప్రచారానికి అంకితం చేశారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విస్తృతంగా పర్యటిస్తూ ఆత్మీయ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లారని గుర్తు చేశారు. సమాజంలో సద్భావన, మానవీయ విలువలు పెంపొందేందుకు ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని వివిధ బ్రహ్మ కుమారీస్ కేంద్రాల ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆమె ఆత్మీయ సేవలను కొనియాడుతూ మౌనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, సత్యవ్రత్, ధ్యాన కేంద్ర సభ్యులు, ఓం శక్తి నగర్ కాలనీ ప్రతినిధులు యంపల్ల రవీందర్ రెడ్డి, ఆకుల ఆనంద్ కుమార్, రాజు నాయక్, రాజిరెడ్డి, ధనపాల్ రెడ్డి తదితరులు పాల్గొని తమ స్మృతులను పంచుకున్నారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## : రామగుండంలో కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 18:-
పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతంలోని ఓసీపీ-3 గని మరియు బేస్ వర్క్‌షాప్‌ను తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను తెలుసుకున్నారు.
కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అనేక అంశాలపై స్పందించిన ఆమె, సంస్థలో ఉద్యోగులపై పరిపాలనా ఒత్తిడి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే చర్యలు తీసుకుంటున్నారని, అదే సమయంలో ఇతర వర్గాలకు వేరే విధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో అమలులోకి వచ్చిన కొన్ని విధానాల వల్ల ఉద్యోగులకు ఆర్థిక నష్టం జరిగిందని తెలుసుకున్నామని, ఆ విషయంలో తమవల్ల జరిగిన పొరపాట్లకు కార్మికులకు క్షమాపణలు తెలియజేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో వాటిని సరిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
వైద్య సేవలు, విద్యా సదుపాయాలు, ఆధారిత ఉద్యోగాల నియామకాలు, పదోన్నతులు, నివాస వసతులు వంటి అంశాల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం మరియు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అన్ని ఉద్యోగులకు సమాన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనిచేసే సిబ్బంది భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, నాసిరకం యంత్రాల కారణంగా కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. దుమ్ము కాలుష్యాన్ని తగ్గించే చర్యలు కూడా సమర్థవంతంగా అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు.
సింగరేణిలో ఖాళీగా ఉన్న నివాస గృహాలను సద్వినియోగం చేసి ఉద్యోగులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. ఆధారిత ఉద్యోగాల



కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం కొత్త రాజకీయ వేదికను ఏర్పాటు చేశామని, కార్మికుల ఆశీర్వాదం మరియు మద్దతుతో వారి సమస్యల పరిష్కారం కోసం మరింత బలంగా పోరాటం కొనసాగిస్తామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉపాధి, రైతు సంక్షేమం మరియు సామాజిక న్యాయం ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

# బిఎస్ బావర్చి రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 18:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ మంకల్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఎస్ బావర్చి రెస్టారెంట్. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్ ఏపూరి నరసింహ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్, బిఎస్ బావర్చి రెస్టారెంట్. నిర్వాహకులు మహమ్మద్ బషీరుద్దీన్ . శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంగూడలో పచ్చదనానికి నాంది..

### వనోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

### పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.. గుర్రంగూడ ఎకో పార్క్‌లో సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 18:-
గుర్రంగూడలో పచ్చదనానికి నాంది.. వనోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలంలోని గుర్రంగూడ ప్రకృతి విహార వనంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న వనోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కను నాటి, అక్కడ ఏర్పాటు చేసిన ప్రకృతి పరిరక్షణకు సంబంధించిన చిత్ర ప్రదర్శనను సందర్శించారు.
గుర్రంగూడ అటవీ ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ముఖ్యమంత్రి, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణ, పార్కుల అభివృద్ధి, పర్యాటక మౌలిక సదుపాయాలకు సంబంధించిన పలు ప్రాజెక్టులను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. మొత్తం రూ.35 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎల్‌బీనగర్ ప్రాంత ప్రజలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న ప్రభుత్వం నగర పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గుర్రంగూడ ప్రాంతాన్ని పచ్చని వాతావరణంతో కూడిన విశిష్ట ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో ఫలాల మార్కెట్ నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. అటవీ భూములను పరిరక్షించడంలో ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, ప్రకృతి సంపదను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.
నగరాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్న ముఖ్యమంత్రి, మూసీ నది పునరుద్ధరణతో పాటు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా నూతన నగర నిర్మాణ ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. గుర్రంగూడ ప్రకృతి వన అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, వనోత్సవం ప్రతి పౌరుడి భాగస్వామ్యంతో విజయవంతం కావాల్సిన ఉద్యమమని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మొక్కలను నాటే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రకృతి సంరక్షణకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అటవీ సంపదను కాపాడటం, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీ మధు యాష్కీ, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్న గారి ఆదేశాల మేరకు, ఈరోజు అంబేద్కర్ నగర్ రోడ్ నెంబర్ 9 లో పర్యటించిన జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ గారు మరియు బస్తీ అధ్యక్షురాలు మంజుల గారు తో కలిసి ఈరోజు అంబేద్కర్ నగర్ లో ఉన్న వంటి సమస్యలను అధికారు దృష్టికి తీసుకెళ్లిన కాటూరి రమేష్ వెంటనే అధికారులు స్పందించి అంబేద్కర్ నగర్ కు సంబంధించిన అధికారి హరిబాబు వచ్చి బస్తి లో ఉన్నవంటి సమస్యలను చూసి ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది.. స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రజలకు భరోసాను కల్పించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కే. శ్రీనివాస్ గారు, పి. ఉపేంద్ర గారు, కే. చంద్రమ్మ గారు, సి. విజయ రావు గారు, పీ. లక్ష్మి గారు, వి. మధుగారు, తదితరులు పాల్గొన్నారు





# అంగన్వాడీ చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రసాదం దుస్తుల పంపిణీ చేసిన దేవేందర్ నాయక్



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 18:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ..గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం తండాలో అంగన్వాడి కేంద్రంలో అమ్మబాట అంగన్వాడి బాట స్కూల్ బాట మన అంగన్వాడిలో పిల్లలందరికీ పోషకాహార అందియాలని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేశారు పిల్లలకు ప్రేమగా జాగ్రత్తగా చూసుకునే బాధ్యత అంగన్వాడి ఆయమ్మ చూసుకోవాలి ఆటపాటలతో కథలు సాంస్కృతి ప్రకృతి సందర్శించిన ప్రత్యక్ష అనుభవాలు చదవడానికి రాయడానికి నైపుణ్యాలకు జాగ్రత్తగా బోధించాలి మన తెలంగాణ గవర్నమెంట్ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్ ప్రైవేట్ స్కూల్ దీటుగా ఇంగ్లీష్ బోధించాలని టీచర్లకు తెలియజేయడం జరిగింది . అదేవిధంగా స్కూల్లో అన్నా ప్రసాదం తినిపించడం జరిగింది స్కూల్లో పుస్తకాలు నోట్ బుక్స్ లు పెన్నులు పెన్సిల్ అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఉప సర్పంచ్ మహేందర్ వార్డ్ మెంబర్స్ ఎం రవి, ఏం మోహన్, ఏం దేవా, ఏం గోపి, ఏం ధర్మ,ఏం శ్రీనివాస్, స్కూల్ టీచర్ శ్రీధర్, అంగన్వాడీ ఆయమ్మ రూప తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలియజేశారు

# తుమ్మలూరు గ్రామంలో చిన్నారులతో అక్షరాభ్యాసం అన్న ప్రసరణ చేయించిన సంగారెడ్డి

### చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు బలమైన పునాదులు ఉపసర్పంచ్ సంగారెడ్డి



( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 18:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామ ఉప్ప సర్పంచ్ సంగారెడ్డి .. మాట్లాడుతూ.. చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలే బలమైన పునాదులు అంటూ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది..అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంగారెడ్డి హాజరై అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో కలిసి అక్షరాభ్యాస చేయించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సంగారెడ్డి మాట్లాడుతూ..బాల్యంలోనే విద్యకు బలమైన పునాది వేయడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఉప సర్పంచ్ సంగారెడ్డి తెలిపారు.పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య,ఆరోగ్య సేవలను సమగ్రంగా అందిస్తూ చిన్నారుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంగారెడ్డి, వార్డు సభ్యులు శివకుమార్, సబితా బాయి, జ్యోతి, కాజే మియా, (చోటు) తదితరులు పాల్గొనడం జరిగింది

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, హరీష్ రావు ను విమర్శిస్తే నాలుక కోస్తాం రేవంత్ రెడ్డి

## రామావత్ రమేష్ నాయక్

ఈరోజు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ నిన్న జరిగిన ఆరుట్ల బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫోర్ లీడర్ హరీష్ రావును తాటి చెట్టు అంటూ వీధుల్లో పెరిగినట్టు పెరిగినవని వ్యక్తిగతంగా ద్వేషించడన్ని తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని వ్యక్తిగతంగా తులనాడుతూ మాట్లాడడం తగదని మీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టినందుకు మా నాయకులను వ్యక్తిగతంగా దూషిస్తున్నవ్ తెలంగాణ భావి భారత పౌరులు విద్యార్థుల మాట్లాడిన బజారు భాష నీ దిగజారుడుతనానికి నిదర్శనం మీరు జరిగిన వాస్తవాలు చెప్పలేక అవినీతి బాగోతం బయట పడుతుందని మా నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి వాళ్లకు ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక మీ ప్రభుత్వం పైన వస్తున్నటు వంటి వ్యతిరేకతను కప్పిపుచ్చుకొవడం కోసం ఇవాళ మా నాయకులను వ్యక్తిగతంగా ద్వేషిస్తున్నావు బిడ్డ రేవంత్ రెడ్డి నువ్వు ప్రజలకి ఇచ్చిన 6 గ్యారంటిలు అమలు చేయడం చేతగాక ఇవాళ వ్యక్తిగతంగా దోషనకు దిగితే ఇలాగే నీ ధోరణి కొనసాగితే రాబోయే కాలంలో ప్రజలు నిన్ను గద్దె దింపి ఇంట్లో కూరుచొబెడతారు రేవంత్ రెడ్డి ఇంకోసారి ఇలాంటి వ్యక్తిగత దోషనాకు దిగితే



నాలుక కోసి చేతిలో పెడతామని హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో పెద్ది శెట్టి సత్యనారాయణ, వరికుప్పల పాండు, దచేపల్లి నరేందర్, ముడిగా శేఖర్ యాదవ్, తోటపల్లి వెంకటేష్,మూడవత్ జగ్గు నాయాక్, నడికుడి రామాంజనేయ చారి, అందుగుల రాజేష్, కర్ణ కంటి రజనీకాంత్ , కొర్ర కోటేష్ తదితరులు పాల్గొన్నారు

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



## కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి గారికి ఘనస్వాగతం పలుకుదాం...!



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 18
కేంద్ర మంత్రివర్గంలో మెరుగైన పనితీరును కనబరుస్తూ మొదటి స్థానంలో నిలిచిన మన తెలంగాణ ముద్దుబిడ్డ కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి గారు మన కందుకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకై 19-6-2026 న అనగా శుక్రవారం నాడు ఉదయం 10:00 గంటలకు విచ్చేస్తున్న సందర్భంగా మండలపరిధిలోని రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పదాధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఘన స్వాగతం పలకవలసిందిగా కోరుతున్నాము.
అభివృద్ధి కార్యక్రమాల వివరాలు
1) మొదటగా మాధవాంజి హాస్పిటల్ శ్రీశైలం హైవే నుండి లేమూరు మీదుగా బేగంపేట్ వరకు 38 కోట్లతో చేపట్టబోయే నూతన రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం లేమూర్ గ్రామంలో పాల్గొంటారు
2) ఆ తరువాత బేగంపేట్ టు ఎలిమినేడు వరకు 17 కోట్లతో చేపట్టబోయే నూతన రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం బేగంపేట్ లో పాల్గొంటారు
3) అనంతరం మీర్ఖాన్ పేట్ టు కొంగర వరకు 30 కోట్లతో చేపట్టబోయే నూతన రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం తిమ్మాపూర్ గ్రామంలో పాల్గొంటారు
భవదీయ నిమ్మ అంజిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులకు విజ్ఞప్తి.

తేదీ:19-06-2026 (శుక్రవారం)
మన ప్రియతమ నాయకుడు,లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని డివిజన్లు,మున్సిపల్ కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ జన్మదిన వేడుకలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.అదేవిధంగా, జిల్లా అధ్యక్షులు ఉదయం 08:00 గంటలకు బోడుప్పల్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, 8:30 గంటలకు పీర్జాదిగూడ లోని బస్ డిపో దెగ్గర మరియు 9:00 గంటలకు ఘట్కేసర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించే శ్రీ రాహుల్ గాంధీ గారీ జన్మదిన వేడుకల్లో పాల్గొని మేడ్చల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉదయం 10:00 గంటలకు శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలలో పాల్గొంటారు .
ఇట్లు,
తోటకూర వజ్రేష్ యాదవ్
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,
మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి.

## ఎల్బీనగర్ నియోజకవర్గం :-



కొత్తపేట డివిజన్ పరిధిలోని గాయత్రిపురంలో గల వరసిద్ధి వినాయక దేవాలయ ముఖద్వారాన్ని మరియు ఆలయంలో నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు.ఈ కార్యక్రమంలో మీజ బొగ్గారపు దయానంద్ గుప్తా గారితో కలిసి పాల్గోన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు.


## సమాజాన్ని బాగు చేసే ఉపాధ్యాయుడే, మనసుని గాయపరిస్తే ఎవరికీ చెప్పాలి?

### జ్ఞానం పంచే చేతులే, బాధలు పంచితే న్యాయం ఎక్కడ వెతకాలి?



మానసికంగా నలిపి,శారీరకంగా వేధించి,ఆర్థికంగా ఇబ్బంది పెట్టినా,నిజం మాత్రం తలవంచదు.దళిత రిపోర్టర్ కలం ఆగదు,అన్యాయాన్ని చూసి మౌనంగా ఉండదు. ఎన్ని అడ్డంకులు వచ్చినా,సత్యం వైపే అడుగులు వేస్తుంది.బాధను బలంగా మార్చుకుని, అవమానాన్ని ఆయుధంగా చేసుకుని,న్యాయం కోసం నిలబడే ప్రతి స్వరం,రేపటి మార్పుకు నాంది అవుతుంది. ది అభినవ ఋషి

## అర్వపల్లి ఎస్ఐ ఈటా సైదులు సస్పెండ్



హైదరాబాద్ ఎ స్టేట్ అర్వపల్లి
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం, నాగారం సర్కిల్ పరిధిలోని అర్వపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఈటా సైదులను బుధవారం జిల్లా ఎస్పీ కె నరసింహ సస్పెండ్ చేశారు.విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడమే కాకుండా, ఒక కీలక ఫోక్సో కేసు వ్యవహారంలో అనుచిత ప్రమేయం ఉన్నట్లు వచ్చిన ఆరోపణలను సీరియస్‌గా పరిగణించిన ఉన్నతాధికారులు ఈ చర్య తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.పలు కేసుల్లో ఆధారాలను తారుమారు చేసి అవినీతి, అక్రమాలను పాల్పడ్డట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ ఘటనల పై ఉన్నతాధికారులు ప్రాథమిక స్థాయిలో విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.విచారణలో బయటపడిన అంశాల ఆధారంగా తక్షణ చర్యగా సస్పెన్షన్ విధించినట్లు సమాచారం. ఈ పరిణామం పోలీస్ విభాగంలో చర్చనీయాంశంగా మారింది.అయితే, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. విచారణ అనంతరం మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.

## కూటమి ప్రభుత్వం విద్యార్థులకు విద్యను దూరం చేస్తుంది.

### ఫీజుల దోపిడీపై ప్రత్యేకమైన చట్టం ఏర్పాటు చేయాలి. బి శ్రీను నాయక్.




చిలకలూరిపేట జూన్ 18.
ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు ఫీజులు ఎక్కువగా వసూలు చేస్తున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫీజుల దోపిడీని నియంత్రించి, తరగతులు వారీగా ఫీజులు వసూలు చేయాలనే నిబంధన పెట్టినప్పుడు, ప్రస్తుత ప్రభుత్వం ఆ విధంగా ఎందుకు చేయలేకపోతుందని పలు విమర్శలు సంధించారు. ఫీజుల దోపిడీ నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యవసర ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ లాంటివి పెరగడం వలన కుటుంబ భారమే కష్టంగా ఉన్నటువంటి తరుణంలో వేల రూపాయలు ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల భారంగా మారుతుందని, ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. దీంతో పేద, బడుగు, బలహీన వర్గాలు చెందిన విద్యార్థులు చదువుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు.ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు గత ఏడాది కంటే 20 శాతం ఫీజులు పెంపు చేయడంతో పాటు.. స్టేషనరీ పేరుతో అక్రమ వసూళ్లు చేస్తున్నారు.దీని కట్టడి చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఒక్కో విద్యార్థి నుంచి స్టేషనరీ కింద 2 వేల నుంచి 5 వేల వరకు వసూలు అక్రమంగా వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల సైతం ఈ విషయాన్ని ఆరోపిస్తున్నారు.
ఎంఆర్పీ కంటే ఎక్కువ రేట్లకు పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకాలు కొనసాగిస్తున్నాయన్నారు. ప్రభుత్వం తరగతుల వారీగా ఫీజులు అమలు చేసి బోర్డు పాఠశాల ఆవరణం బయట పెట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆ విధంగా చేయకపోతే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్



హస్తినాపురం డివిజన్
భారతీయ జనతా పార్టీ చేపడుతున్న SIR (Special Intensive Revision) కార్యక్రమంలో భాగంగా హస్తినాపురం డివిజన్ పరిధిలోని బూత్ నంబర్లు 395, 398, 399, 400, 401, 405, 406, 407, 408, 409, 410, 411, 423, 424లలో బీఎల్ఓ-2 సభ్యులతో డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది.
ఈ సందర్భంగా ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బీఎల్ఓ-2 సభ్యులు సమన్వయంతో పనిచేయాలని, అర్హులైన ప్రతి ఓటరికి ఓటరు జాబితాలో స్థానం కల్పించేలా కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గజ్జల రాజు గౌడ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ గౌని వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కంది శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ చందు, సీనియర్ నాయకులు మునీల్ నాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సిహెచ్ గణేష్, యువ మోర్చా ఉపాధ్యక్షులు శివకుమార్, కార్యవర్గ సభ్యులు మేస్త్రి రాజు, అంజి ముత్తురాజు, రాము, పులికొండ నరేష్, బీఎల్ఓ-2 సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.
ఎరుకల మల్లేష్ గౌడ్
అధ్యక్షులు, హస్తినాపురం డివిజన్
భారతీయ జనతా పార్టీ

## స్టాండ్ విత్ అభిజిత్ దీప్కే



కాక్రోచ్ జనతా పార్టీ అధ్యక్షుడి పై దాడికి పాల్పడింది. ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి ఇతని పేరు "రాకేష్ గుర్జర్" దీజీు - ాూా కార్యకర్త రాజస్థాన్ రాజధాని జైపూర్ లో కాక్రోచ్ జనత పార్టీ నీట్ పేపర్ లీక్ తో విద్యార్తుల ఆత్మహత్యలకు బాధ్యత వహించాలని బీజేపీ కేంద్ర మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరసన తెలిపితే అక్కడి నిరసన ప్రాంతానికి వచ్చి కాక్రోచ్ జనతా పార్టీ అధినేత అభిజిత్ ని చెంపదెబ్బ కొట్టబోయడు
వెంటనే స్పందించిన విద్యార్థులు నిరుద్యోగులు వీడిని పట్టుకుని కుక్కని కొట్టినట్టు కొట్టారు. గట్టిగా తన్నులు తిన్నాడు, దెబ్బలు బాగానే తాకయి హాస్పిటల్ లో ఉన్నాడు, అరేయ్ బత్తాయిలు ఇలాంటివి మీకు ఇప్పుడు కుదరవు ఏదైనా కొత్త పద్ధతిని తీసుకురండి, ఇది పాత పథకం ఇప్పుడు ఇలాంటివి చేస్తే మరింత రివర్స్ అవుతుందని మర్చిపోతే ఎట్లా ముందే దేశంలో కోట్లాదిమంది నిరుద్యోగం విద్య వైద్యం లేక పేదరికంతో కొట్టుమిట్టు ఆడుతున్నది. నీట్ పేపర్ లీక్ చేయడం వెనకాల చాలా కుట్రలు కుతంత్రాలు దాగి ఉన్నాయి. వాటిని అర్థం చేసుకోకుండా రాజ్యం ఏది చేసినా రాజ్యం మంచి కోసమే అంటే ప్రజల తిరుగుబాటు గిట్లనే ఉంటది, రాజ్యాన్ని పాలించాలంటే దాని సిద్ధాంతం ప్రకారం పాలించాలి కానీ, పాలనలో కులం మతం రంగులు పూసి రాజ్య సిద్ధాంతాన్ని రద్దుచేసి కుల స్వభావంతో కూడిన సిద్ధాంతం బాబాజలం మిగతా వర్గాలకు అన్యాయంగా మారుతుందని భావించినప్పుడు, నిరసన గిట్లనే ఉంటది, పక్క దేశాల్లో నేపాల్, శ్రీలంకలో ఏం జరిగింది. ఆకలి మంటల పోలి కేకలు ఒక్కసారి దిక్కులు పిక్కటిల్లెల ఉప్పెనలై లేస్తే సముద్ర అలల కంటే వేగంతో దూసుకుపోయే యువతరం ప్రపంచంలో కేవలం భారతదేశానికి మాత్రమే సాధ్యం అవుతుంది. ఎందుకంటే ఇక్కడ ఉన్న అసమానతలు ఇక్కడ ఉన్న దోపిడి దుర్మార్గం ప్రపంచంలో ఎక్కడా లేదు, ఇప్పటికైనా రాజ్యాన్నేలే నేతలారా సిగ్గుతో తలదించుకొవాలి ప్రజలకు అవసరమైన అంశాలను సమగ్రంగా విశ్లేషణ చేసి అమలు చేయాలి. నేటి యువత 21 సంవత్సరం నుంచి 45 సంవత్సరాల వరకు పెళ్లిళ్లు చేసుకోవడం లేదంటే దాని వెనకాల ఎన్ని కారణాలు ఉన్నాయో సమగ్రంగా అర్థం చేసుకోవాలి, ఈ దేశ సంపద నేటి యువతి యువకులే వీళ్లే నేడు అసమానతలు తట్టుకోలేక నిరుద్యోగంతో ఆర్థిక వెసులుబాటు లేక చాలా మంది విసుగుచేంది, మద్యానికి మత్తు పానీయాలకు డ్రక్స్ కు బానిసలై నడివీధుల్లో తులుతుంటే ఇంత దౌర్భాగ్యంగా ఉంటుందో అర్థం చేసుకోవాలి, లేకుంటే భవిష్యత్తులో యువత తిరుగుబాటు చాలా సీరియస్ గా ఉండే పరిస్థితులు దాపరించాయి. రాజ్యమా ఇప్పటికైనా స్పందించాలి మాట్లాడాలి.

ఇట్లు
యం ఎ, స్టాలిన్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్ 9949100309

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ మరియు స్కాలర్షిపులను తక్షణమే విడుదల చేయాలని బిసి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయాలని ముట్టడించిన

### - బిసి విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్.






హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతి నిధి హైదరాబాద్
పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ మరియు స్కాలర్షిపులను తక్షణమే విడుదల చేయాలని బిసి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయాలని ముట్టడించిన బిసి విద్యార్థి నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు గోషామహల్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా బిసి విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ జివో నెంబర్ 8,9 రద్దు చేసి అదేవిధంగా విద్యార్థులు ఆరోగ్య పరిస్థితుల వల్ల మరియు కుటుంబ పరిస్థితులు వల్ల మధ్యలో విద్యార్థులు చదువు మానేస్తే కోర్సు ఫీజును రికవరీ చేసే రెవెన్యూ రికవరీ పద్దతిని తక్షణమే ఎత్తి వేయాలని కోరుతూ పాత పద్దతిలోనే విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ను అమలు చేయాలని స్కాలర్షిపులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ మరియు స్కాలర్షిపులను తక్షణమే విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాని నిర్మిస్తామని బొల్లెపల్లి స్వామి గౌడ్ అన్నారు. కార్యక్రమంలో బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం, గుంటి మహేష్, నిద్ర సంపత్, సత్య దేవ్,ఇంద్రం రజక, మల్లిఖార్జున్, నల్ల మధు,విజయ్,అరవింద్, సిద్దార్థ్, మహేష్ తదితరులు

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
19 శుక్రవారంజూన్ 2026

# ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్ఏ ల పాత్ర కీలకం

## – రాబోయే రోజుల్లో డివిజన్ స్థాయిలో క్రియాశీలకంగా పని చేయాలి,
## – 30, 5, 6 డివిజన్ల బీఎల్ఏ ల సమావేశంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,
## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్,

30వ డివిజన్ బీఎల్ఏ ల సమావేశాన్ని బుధవారం ఉదయం బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు నిర్వహించారు. 5, 6 డివిజన్ల బీఎల్ఏ ల సమావేశాన్ని కిషన్ పుర లోని వీ కన్వెన్షన్ నందు బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ప్రక్రియలో పాల్గొనాలని బీఎల్ఏ లకు సూచించారు. ఓటరుకు ఓటు మ్యాపింగ్ కు బీఎల్వో లతో కలిసి పని చేయాలని అన్నారు. ఓటరులను గుర్తించి వారి ఓటును మ్యాపింగ్ చేసేలా కృషి చేయాలని తెలిపారు.




అర్హుల ఓటును తొలగించకుండా కాపాడాలని అన్నారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేద్దామని అన్నారు. దానిలో భాగంగా ఇప్పటికే బూత్ కమిటీలను, డివిజన్ ఇంచార్జ్ లను పార్టీ పరంగా నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా బూత్ కమిటీలే ప్రామాణికంగా త్వరలో మరింతగా క్షేత్ర స్థాయిలో పని చేద్దామని పిలుపునిచ్చారు

పార్టీ కోసం పని చేసే వారికి అవకాశాలు, గుర్తింపు ఉంటుందని భరోసానిచ్చారు. అవకాశావాదులు పార్టీని విడిచిపోయారు, అంకితభావం ఉన్న ఆత్మీయులు పార్టీ కి అండగా ఉన్నారని అన్నారు

పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ శ్రేణులు, గులాబీ సైనికులు పోరాడుతున్నారు. ఉద్యమిస్తున్న, ప్రజల అండగా ఉన్న మనపై కేసులు నమోదు అవుతున్నాయి అయినా పోరాటం ఆపబోమని, అండగా ఉన్న పార్టీ శ్రేణులకు అందరికి ప్రత్యేక ధన్యవాదములు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు

# బాలసముద్రంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు..



30వ డివిజన్ పరిధిలోని బాలసముద్రం కి చెందిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు మరియు యువకులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తగా చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, ప్రజా ప్రభుత్వ లక్ష్యాలు, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం మరియు ప్రాంతీయ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరగడంతోనే పెద్ద ఎత్తున పార్టీ చేరికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. బాలసముద్రం ప్రాంత అభివృద్ధి, కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు సూచించారు.


కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తోట పవన్, స్వామి, శ్రీనివాస్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గొండి మండలంలో కొనసాగుతున్న గృహప్రవేశాల పరంపర

దుగ్గొండి మండలంలోని పోనకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన కందికొండ రజితసమ్మయ్య, రాసమల్ల సాంబలక్ష్మిప్రభాకర్, రాసమల్ల సుజాత కుటుంబాల నూతన గృహాల గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై రిబ్బన్ కటింగ్ చేసి గృహాలను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు శాశ్వత నివాసం కల్పించామని, అదే సంకల్పంతో నేడు ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు దక్కేలా చూడటం తమ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను నేరుగా ప్రజల వద్దకు చేర్చుతూ, ప్రజలకు అండగా నిలవడమే కాంగ్రెస్ నాయకత్వం ప్రత్యేకత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు



పాల్గొన్నారు.

# పరిస్థితి అనుకూలంగా ఉండకపోవచ్చు...

## వరి సాగు తగ్గించండి: తుమ్మల నాగేశ్వరరావు



ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జులై నెలల్లో వర్షాలు కాస్త తగ్గే సూచనలు ఉన్నాయని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఎక్కువ నీరు అవసరమయ్యే వరి సాగును కాస్త తగ్గించి, మంచి లాభాలనిచ్చే ఆయిల్‌పామ్ వైపు దృష్టి పెట్టాలని రైతులను ఆయన కోరారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలతో ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయడం ప్రస్తుతానికి మంచి నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఎరువుల కొరత గురించి రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90.22 లక్షల బస్తాల యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇందులో మార్క్‌ఫెడ్ వద్ద అత్యధికంగా 59.56 లక్షల బస్తాలు ఉండగా.. రిటైల్ షాపుల్లో 22.67 లక్షలు, సహకార సంఘాల్లో 5.56 లక్షలు, గోడౌన్లలో మరో 3.56 లక్షల బస్తాల స్టాక్ అందుబాటులో ఉందని వెల్లడించారు. సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం పూర్తి సన్నద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. టెక్నాలజీని వాడుకుంటూ రైతులు సులభంగా ఎరువులు పొందేలా ప్రభుత్వం తీసుకొచ్చిన ఫర్టిలైజర్ యాప్‌కు కూడా మంచి స్పందన వస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులు దీని ద్వారా 13.22 లక్షల బస్తాలను బుక్ చేసుకోగా, అందులో 11.18 లక్షల బస్తాలు ఇప్పటికే రైతులకు చేరిపోయాయని చెప్పారు. రైతుల ఫీడ్‌బ్యాక్ ప్రకారం ఈ యాప్‌లో నిరంతరం మార్పులు చేస్తున్నామని, ఒకవేళ స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఉంటే వారి కోసం ప్రత్యేకంగా టోల్-ఫ్రీ నంబర్ ద్వారా బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని కూడా కల్పించామని వెల్లడించారు.

# సీతారాంపురంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల పట్టణంలోని సీతారాంపురంలో శ్రీ లక్ష్మీ భూలక్ష్మీ సహిత నాగశిరల (బోడ్రాయి), పోచమ్మ, దుర్గమ్మ, మైసమ్మ, గ్రామదేవతా సహిత నాగేంద్ర, నవగ్రహ మూలతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాల్లో దేవాలయాలు, గ్రామదేవతల ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని దేవతలను ప్రార్థించినట్లు తెలిపారు. సీతారాంపురం ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ మహోత్సవం విజయవంతం కావడం ఆనందదాయకమని అన్నారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం



పలికి, శాలువాతో సన్మానించారు.

# త్వరలో నల్గొండలో లక్ష మందితో భారీ బహిరంగ సభ..మంత్రి కోమటిరెడ్డి




దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా..ఒకే రోజు రూ.13 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా డబుల్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నాం.. రూ.10,410 కోట్లతో హైదరాబాద్-విజయవాడ హైవే (6 లేన్స్+2 సర్వీస్ లేన్స్) విస్తరణ పనులకు ఆగస్టులో టెండర్లు పిలుస్తున్నాం.. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి వద్ద యాక్సిడెంట్ స్పాట్ల నివారణకు రూ.375 కోట్లు మంజూరు చేయించాను.. వీటితో పాటు ఫ్యూచర్ సిటీ మీదుగా అమరావతి-మచిలీపట్నం-బెంగళూరు, అలాగే మంచిర్యాల-నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేల పనులు వేగవంతం చేశాం..మరో రెండేళ్లలో.. "దేశంలో అత్యుత్తమ రోడ్లు మన తెలంగాణలోనే ఉన్నాయి" అని మనం గర్వంగా కాలర్ ఎగరేసేలా అభివృద్ధి చేసి తీరుతాం..

# పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుంది

## – అర్హులందరికీ దశలవారీగా ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం,
## – పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నాం,
## – 72 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ,
## – పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,

సంగెం మండల కేంద్రంలోని ఎం ఆర్ వో కార్యాలయం ముందు సంగెం మండల పరిధిలోని 25 గ్రామాల లోని 72 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...




పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుందని అన్నారు. పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వ పాలకులు స్కీం లు, స్కామ్ లతో వెలకోట్లు సంపాదించారని ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని తెలిపారు.

# అనకాపల్లి మండల విద్యాశాఖాధికారిగా బి కే ఎస్ విశ్వేశ్వరరావు (కాశీ)



అనకాపల్లి మండల రెండో మండల విద్యాశాఖాధికారి గా బి కె ఎస్ విశ్వేశ్వరరావు ( కాశీ) బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం బుచ్చియ్య పేట మండలం ఎం ఈ ఓ గా పనిచేస్తున్న విశ్వేశ్వరరావు ను అదనపు బాధ్యతలతో అనకాపల్లి రెండో ఎంఈఓ గా నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఉత్తర్వులు విడుదల చేశారు. అనకాపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించిన విశ్వేశ్వరరావు (కాశీ ) ని ఒకటో మండల విద్యాశాఖాధికారి ఎం కే శ్రీదేవి, కార్యాలయ ప్రతినిధులు లక్ష్మి, అప్పారావు, సీఆర్పీలు సబ్బవరపు శంకరరావు, నీలవేణి, పద్మజ, వెంకటేష్, దేవి, అప్పారావు, శ్యామల, తులసి, శిరీష తదితరులు స్వాగతం పలికి అభినందించారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# రష్మిక 'మైసా' నుంచి అప్‌డేట్.. సాంగ్ షూటింగ్ పూర్తి!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' నుంచి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలోని ఒక కీలకమైన పాట చిత్రీకరణ పూర్తయినట్లు చిత్ర దర్శకుడు రవీంద్ర పుల్లే వెల్లడించారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో సెట్స్‌కు సంబంధించిన ఫోటోను పంచుకుంటూ, "చవీఎయిఘు సాంగ్ ప్యాకప్" అని ఆయన పోస్ట్ చేశారు. రష్మికపై చిత్రీకరించిన ఈ పాటకు ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ నృత్య దర్శకత్వం వహించారు.
ఈ చిత్రం ప్రకటించినప్పటి నుంచే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల కేరళలో ఈ సినిమాకు సంబంధించి ఒక సుదీర్ఘ షెడ్యూల్ పూర్తయిన సంగతి తెలిసిందే. ఆ షెడ్యూల్‌లో స్టంట్ మాస్టర్ కెచా కంపాక్డీ పర్యవేక్షణలో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించారు. ఇందులో రష్మిక స్వయంగా కొన్ని హై-ఇంటెన్సిటీ యాక్షన్ సీక్వెన్స్‌లలో నటించినట్లు సమాచారం. ఈ యాక్షన్ సన్నివేశాల్లో సహజంగా నటించేందుకు రష్మిక థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. అక్కడ రోజూ 8 గంటల పాటు శ్రమించి, అంతర్జాతీయ నిపుణుల వద్ద అధునాతన స్టంట్స్, హ్యాండ్-టు-హ్యాండ్ కంబాట్ వంటివి నేర్చుకున్నారు. ఈ చిత్రంలో రష్మిక ఒక గిరిజన (గోండు) యువతి పాత్రలో కనిపించనున్నారు. శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమ అవసరమైన ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా సిద్ధమయ్యారు.
అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండీ లాంగ్ ఈ




చిత్రానికి స్టంట్స్ పర్యవేక్షిస్తున్నారు. రష్మికతో పాటు ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రేయాస్ పి కృష్ణ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూరుస్తున్నారు.

# పింక్ లాంజ్ అవుట్‌ఫిట్‌లో సీరత్ కపూర్ రచ్చ..

## హాట్ క్యాప్షన్‌తో వైరల్ అవుతున్న పిక్స్!

టాలీవుడ్ లక్కీ బ్యూటీ సీరత్ కపూర్ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన గ్లామరస్ ఫొటోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. లగ్జరీ బ్లషింగ్ పింక్ ఫ్లోరల్ శాటిన్ అవుట్‌ఫిట్‌లో ఆమె పంచుకున్న ఫొటోస్ కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తున్నాయి. ఒక క్రేజీ హాట్ క్యాప్షన్‌తో ఆమె షేర్ చేసిన ఈ ఫోటోషూట్ పిక్స్ ప్రస్తుతం నెట్టింట భారీగా వైరల్ అవుతున్నాయి. 2 పింక్ అవుట్‌ఫిట్‌లో మైండ్ బ్లాకింగ్ లుక్స్: సీరత్ కపూర్ తన లేటెస్ట్ ఫొటో షూట్ కోసం ఎంచుకున్న డ్రెస్ చాలా కొత్తగా, స్టైలిష్‌గా ఉంది. మూడు మ్యాచింగ్ కో-ఆర్డినేట్స్ ఉన్న ఈ లగ్జరీ బ్లషింగ్ పింక్ లాంజ్‌వేర్ సెట్‌లో ఆమె మెరిసిపోతోంది. ఇక ఫ్లోరల్ శాటిన్ బస్టీయర్ క్రాప్ టాప్, హై-వ్యాస్ట్ రిలాక్స్‌డ్ షార్ట్స్, దానికి తోడు లాంగ్-లైన్ ఫ్లూయిడ్ డ్రేప్ రోబ్ వేసుకుని ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. సూర్యుడు మూడ్ సెట్ చేయట్లేదు.. క్రేజీ క్యాప్షన్: ఈ హాట్ అండ్ క్లాసీ ఫొటోలను షేర్ చేస్తూ సీరత్ కపూర్ పెట్టిన క్యాప్షన్ కూడా అందరినీ ఆకట్టుకుంటోంది. "నో బేబీ.. సూర్యుడు ఇక్కడ మూడ్‌ని సెట్ చేయడం లేదు, నాలోని మేషరాశి ఎనర్జీని రీఫ్యూయల్ చేస్తున్నాడు" అంటూ చాలా ఇంట్రెస్టింగ్‌గా రాసుకొచ్చింది. ఇక ఈ సన్‌కిస్డ్ లుక్స్‌లో ఆమె గ్లామర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. 'రన్ రాజా రన్' బ్యూటీగా క్రేజ్: సీరత్ కపూర్ టాలీవుడ్ ప్రేక్షకులకు చాలా సుపరిచితురాలు. 2014లో బాలీవుడ్ సినిమా 'జిద్'తో కెరీర్ స్టార్ట్ చేసినా.. టాలీవుడ్‌లో శర్వానంద్ సరసన చేసిన 'రన్ రాజా రన్' సినిమాతో ఈమెకు సూపర్ క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత 'రాజుగారి గది 2', 'కృష్ణ అండ్ హిజ్ లీల' వంటి సినిమాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక లాక్‌డౌన్ టైమ్‌లో ఈమె నటించిన 'మా వింత గాథ వినుమా' ఓటీటీలో రిలీజ్ అయి ఆకట్టుకుంది. చేతినిండా క్రేజీ ప్రాజెక్టులు ప్రస్తుతం సీరత్ కపూర్ చేతిలో కొన్ని ఆసక్తికరమైన సినిమాలు ఉన్నాయి. అందులో 'జాతస్య మరణం ధ్రువం', అలాగే 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే ప్రాజెక్టులు విడుదలకు సిద్ధమవుతున్నాయి. ఇవే కాకుండా, టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ 'దిల్ రాజు ప్రొడక్షన్స్' బ్యానర్‌లో కూడా ఆమె కొన్ని క్రేజీ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, షూటింగ్‌లకు సన్నాహాలు చేస్తున్నట్లు టాక్. ఒకవైపు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు ఇలాంటి క్రేజీ ఫొటో షూట్లతో సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటోంది సీరత్ కపూర్. గ్లామర్ ప్లస్ టాలెంట్ ఉన్న ఈ బ్యూటీ.. రాబోయే చిత్రాలతో టాలీవుడ్‌లో ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.



# విజయ్ 'జననాయగన్' రిలీజ్‌కు లైన్ క్లియర్? జూన్ 26న విడుదలకు ప్లాన్

తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జోసఫ్ విజయ్, పూర్తిస్థాయి రాజకీయాల్లోకి వెళ్లడానికి ముందు నటించిన చివరి చిత్రం 'జననాయగన్' విడుదలకు సంబంధించి కీలక అప్‌డేట్ వెలువడింది. ఎన్నో వాయిదాల అనంతరం, ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌ను జూన్ 26న థియేటర్లలోకి తీసుకురావాలని చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. అయితే, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) నుంచి తుది అనుమతి లభించడంపైనే ఈ సినిమా విడుదల ఆధారపడి ఉంది.
తాజా సమాచారం ప్రకారం, జూన్ 19 నాటికి సెన్సార్ సర్టిఫికేట్ వస్తుందని చిత్రబృందం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఎటువంటి ఆటంకాలు లేకుండా సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయితే, జూన్



26న సినిమా విడుదల ఖాయమని తెలుస్తోంది. ఒకవేళ జూన్ 22 నాటికి అనుమతులు లభించకపోతే, డిస్ట్రిబ్యూటర్ల నుంచి తీసుకున్న అడ్వాన్సులను తిరిగి చెల్లించేందుకు నిర్మాతలు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ పరిస్థితి తలెత్తితే తన పారితోషికాన్ని సైతం వెనక్కి ఇచ్చేందుకు విజయ్ ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించింది. పూజా హెగ్డే, మమిత బైజు, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషించగా, అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. వాస్తవానికి ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయాలని భావించారు. అయితే, 2025 డిసెంబర్‌లో సెన్సార్‌కు వెళ్లినప్పటి నుంచి ఈ చిత్రానికి అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. ఫిర్యాదులు, రివైజింగ్ కమిటీ సమీక్షలు, మద్రాస్ హైకోర్టు మరియు సుప్రీంకోర్టులలో న్యాయపోరాటాలు, ఏప్రిల్‌లో సినిమా ఆన్‌లైన్‌లో లీక్ అవ్వడం వంటి కారణాలతో విడుదల నెలల తరబడి వాయిదా పడుతూ వచ్చింది.

# నేటి నుంచి 'పెద్ది'లో మరో ఆరు నిమిషాల కొత్త సన్నివేశాలు



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' చిత్రంలో కీలక మార్పులు చేశారు. విడుదలై రెండు వారాలు పూర్తయిన నేపథ్యంలో ప్రేక్షకులకు మరింత మెరుగైన అనుభూతి కల్పించేందుకు చిత్రంలో కొత్త సన్నివేశాలను జోడిస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.
గురువారం నుంచి థియేటర్లలో ప్రదర్శించే వెర్షన్‌లో అదనంగా 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల కొత్త ఫుటేజీని చేర్చనున్నారు. దీంతో సినిమా నిడివి మరింత పెరగనుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. కొత్త సన్నివేశాలతో 'పెద్ది' అనుభూతి మరింత మెరుగవుతుందని పేర్కొంది. ఇటీవల జాన్వీ కపూర్‌కు సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రం నుంచి తొలగించారనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో కొత్త ఫుటేజీని జోడించడం ఆసక్తికరంగా మారింది. అయితే కొత్తగా చేర్చిన సన్నివేశాల్లో ఏమి ఉంటాయనే విషయాన్ని నిర్మాతలు వెల్లడించలేదు. మరోవైపు, గురువారం నుంచి ఈ చిత్రాన్ని సాధారణ టికెట్ ధరలతో ప్రదర్శించనున్నారు. దీంతో ప్రేక్షకుల ఆదరణ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. జూన్ 4న విడుదలైన 'పెద్ది'కి తొలి రోజుల్లో మంచి స్పందన లభించింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో ఈ చిత్రం బలమైన వసూళ్లు సాధించింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం 14వ రోజున దేశవ్యాప్తంగా రూ.2.45 కోట్ల నికర వసూళ్లు రాబట్టిన ఈ సినిమా మొత్తం ఇండియా నెట్ కలెక్షన్లు రూ.226 కోట్లకు చేరాయి. గ్రాస్ వసూళ్లు రూ.267 కోట్లకు పైగా నమోదైనట్లు సమాచారం. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందన మధ్య ప్రదర్శితమవుతున్న ఈ చిత్రానికి కొత్త సన్నివేశాలు ఎంతవరకు కలిసివస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

# వెంకీ త్రివిక్రమ్.. లక్కీ మంత్ సెంటిమెంట్ రిపీట్ అయ్యేనా?



వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్ లో వస్తున్న ఆదర్శ కుటుంబం హెచ్ నెం 47 సినిమా విడుదలపై ఒక క్రేజీ టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాను అక్టోబర్ నెలలో థియేటర్లలోకి తీసుకురావడానికి టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టిగా చర్చ నడుస్తోంది. ఇన్ని రోజులు ఈ సినిమా దీపావళి లేదా వచ్చే ఏడాది సంక్రాంతి రేసులో ఉంటుందని భావించినా, లేటెస్ట్ గా అక్టోబర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే గాంధీ జయంతి రోజున కూడా సినిమా వచ్చే అవకాశం ఉందనే టాక్ ఒక వైపు వినిపిస్తోంది. మరోవైపు త్రివిక్రమ్ కెరీర్ లో అక్టోబర్ నెలకు ఉన్న ప్రత్యేక కనెక్షన్ చూస్తుంటే వేరే తేదీలను కూడా పరిశీలించే అవకాశం లేకపోలేదు. రైటర్ గా త్రివిక్రమ్ కు ఫస్ట్ బిగ్ బ్రేక్ ఇచ్చిన నువ్వే కావాలి సినిమా 2000 సంవత్సరం అక్టోబర్ 13న రిలీజై అప్పట్లో సంచలన విజయం సాధించింది. ఆ ఒక్క సినిమాతోనే క్రేజ్ మారిపోయింది. దర్శకుడిగా పరిచయం అయిన మొదటి సినిమా నువ్వే నువ్వే కూడా 2002 అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చి ఫ్యామిలీ ఆడియన్స్ మనసులు గెలుచుకుంది. ఒకవేళ అక్టోబర్ 2 కుదరకపోతే, సెంటిమెంట్ పరంగా నువ్వే నువ్వే విడుదలైన అక్టోబర్ 10వ తేదీన ఈ కొత్త సినిమాను తెచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. మేకర్స్ కూడా ఈ లక్కీ డేట్స్ పై ఒక లుక్ వేసినట్లు సమాచారం. ఇవే కాకుండా త్రివిక్రమ్ కెరీర్ లో మరికొన్ని ముఖ్యమైన సినిమాలు ఈ నెలలోనే వచ్చాయి. మహేష్ బాబుతో చేసిన ఖలేజా 2010 అక్టోబర్ 7న విడుదలైంది. కమర్షియల్ గా పెద్దగా వర్కవుట్ అవ్వకపోయినా రైటింగ్ పరంగా అదొక కల్ట్ క్లాసిక్ గా నిలిచింది. ఎన్టీఆర్ తో తీసిన అరవింద సమేత వీర రాఘవ 2018 అక్టోబర్ 11న రిలీజై బాక్సాఫీస్ దగ్గర రికార్డ్ రేంజ్ ఓపెనింగ్స్ అందుకుంది. ఆ సినిమా దసరా సెలవులను పక్కాగా వాడుకుని బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. అత్తారింటికి దారేది కూడా సెప్టెంబర్ చివర్లో వచ్చి అక్టోబర్ అంతా థియేటర్లలో సందడి చేసింది. కొద్ది రోజులుగా స్క్రిప్ట్ లో కొన్ని మార్పులు చేస్తున్నారనే టాక్ ఇండస్ట్రీలో నడిచిన సంగతి తెలిసిందే. కాపీరైట్ ఇబ్బందులు రాకుండా రైటింగ్ టేబుల్ పై చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారని అనుకున్నారు. కానీ ఇప్పుడు షూటింగ్ పనులను వేగవంతం చేసి అక్టోబర్ లోనే తేవాలని మేకర్స్ ప్లానింగ్ లో ఉన్నట్లు టాక్. వెంకీ మార్క్ ఫ్యామిలీ ఎమోషన్స్ కు త్రివిక్రమ్ డైలాగ్స్ తోడైతే పండగ సీజన్ కు పర్ఫెక్ట్ గా సెట్ అవుతుంది. ఈ ఏడాది సెకండాఫ్ లో ఇప్పటికే చాలా పెద్ద సినిమాలు లైన్ లో ఉన్నాయి. అక్టోబర్ లో బాలకృష్ణ సినిమాతో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు కూడా వచ్చే ఛాన్స్ ఉంది. ఇలాంటి టైమ్ లో వెంకీ లాంటి స్టార్ హీరో సినిమా దసరా రేసులోకి వస్తే థియేటర్ల వద్ద పోటీ చాలా ఆసక్తికరంగా మారుతుంది. ఏదేమైనా ఈ అక్టోబర్ రిలీజ్ డేట్ పై పూర్తి క్లారిటీ రావాలంటే ప్రొడక్షన్ హౌస్ అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఇచ్చే వరకు ఆగాల్సిందే.







